# దేవునిపట్ల, మానవుని పట్ల మరియు తనపట్ల దేవుని రాజ్యపౌరుల యొక్క వైఖరులు

# Attitudes of the Citizens of God's Kingdom Toward God, Mankind and Self

## ఉపోద్ఘాతము

బోధించ సమర్థులని మనకు తెలిసిన రాజులు బహు కొందరే. ఉపమానములను గూర్చిన మన పతనము మనరాజైన యేసుక్రీస్తు ''రబ్బూని''(బోధకుని)గా తన్ను నిజముగా ప్రత్యేకపరచుకొనుటను చూపించెను. మూడవభాగము నందలి ఉపమానములు, యేసు చెప్పినప్పుడు ఆయన అర్థము యొక్క పూర్తి ప్రభావమును మనకు తెలుపును.

> *దేవుని రాజ్యమెప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయననడిగినప్పుడు ఆయన - దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవునిరాజ్యము మీమధ్యనేయున్నది గనుక, ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని చెప్పవీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను.* *లూకా 17:20,21*

దేవుడు, యేసుక్రీస్తు ద్వారా మన హృదయములను, మనస్సులను యేలునప్పుడు దయాళుత్వము, క్షమాపణ, హృదయశుద్ధి, వినయము మరియు విశ్వాసము అను లక్షణములు ఫలితముగా వచ్చునవైయున్నవి. ప్రస్తుతము గృహ నిర్వాకత్వము యొక్క బాధ్యతను అంగీకరించుటకు మనము సిద్ధముగా నుండవలెను మరియు నిత్యత్వము నందలి మన స్వాస్థ్యముల కొరకు యెదురు చూడవలెను. ఈ మూడవ భాగమునందలి ఈ పాఠముల పరంపరలో యేసు తన ఉపమానముల ద్వారాదేవుని రాజ్యమునుగూర్చి వెల్లడిచేయు ఉత్సాహపరచు కొన్ని అంశములే ఈ పాఠములు.

మన తండ్రి రాజ్యమునందలి జీవితమును గూర్చిన మన బోధకునిగా దేవుని కుమారుని మనము కలిగియుండునట్లు దీవించబడితిమి. యేసుక్రీస్తును మన బోధకుని యొక్క మహోన్నతమైన శీలమును బట్టి, మన వృద్ధి సామర్థ్యము పరిమితి లేనిదై యున్నది.

> *మరియు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను. గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి దారి చూపగలడా? వారిద్దరును గుంటలోపడుదురు గదా! శిష్యుడు తన బోధకునికంటే అధికుడు కాడు, సిద్ధుడైన ప్రతివాడును తన బోధకునివలె ఉండును.* *లూకా 6:39,40.*

దేవుని రాజ్యమునకు వెలుపటనున్నవారు తమకు మార్గము చూపువారిగా సామాన్యమైన మానవులను (దైవజ్ఞానం లేని మానవులను) కలిగి యున్నారు. వారు మానవ జ్ఞానమునకు మించిన ఎక్కువ జ్ఞానము కలిగియుండలేరు. నిజజీవితమునకు మరియు సంతోషమునకు సంబంధించి తమయొక్క ఆత్మీయ గ్రుడ్డి బోధకులతో కలిపి వారు ''గుంటలో'' ఖచ్చితముగా పడుదురు. క్రైస్తవులు మన బోధకుడైన దేవుని కుమారుడైన యేసుక్రీస్తువలె నుండు సామర్థ్యమును కలిగి యున్నారు. ఇది మన ఆత్మీయ వృద్ధిచే సాధ్యపడును. ఎందుకనగా ఆ సామర్థ్యముతో మానవులను దేవుడు నిర్మించెను (మత్తయి 18:3,4). వ్యక్తిగతముగా యేసు మన సామర్థ్యమునకు వివరణయైయున్నాడు. ఆయన మన జీవనియమమైయున్నాడు (యోహాను 1:1-5,12).